WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టె ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 202 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 18 జూలై 2025 | వెల : 2-00

- 66 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల నియామకం
- నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగంగా కొనసాగిస్తోంది కూటమి ప్రభుత్వం
- మొత్తం 66 కమిటీలకు నూతన ఛైర్మన్లను నియమించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- జనసేన పార్టీకి 9 ఎఎంసీలలో ఛైర్మన్ పదవులు, బీజేపీకి 4 ఎఎంసీలలో అవకాశం
- మిగిలిన ఛైర్మన్ పదవులను ప్రధానంగా తెలుగుదేశం పార్టీ నాయకులు భర్తీ



# రైతులకు కొత్త నేతలు

**స్వర్ణసాగరం అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పాలన బాధ్యతలు చేపట్టిన తరువాత, నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగంగా కొనసాగిస్తోంది. తాజాగా రాష్ట్ర వ్యవసాయ రంగానికి మరింత బలాన్నివ్వాలన్న లక్ష్యంతో కీలక నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ మార్కెట్ వ్యవస్థలో కీలకమైన అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు సంబంధించి కీలకంగా వ్యవహరించే ఛైర్మన్ పదవులను ఖరారు చేసింది. మొత్తం 66 కమిటీలకు నూతన ఛైర్మన్లను నియమించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నియామకాల్లో రాజకీయ సమతుల్యతతో పాటు సామాజిక న్యాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నారు. ఈ పదవుల ద్వారా వివిధ వర్గాలకు, ముఖ్యంగా మహిళలకు పెద్ద ఎత్తున ప్రాతినిధ్యం కల్పించారు. 66 ఎఎంసీలలో ఛైర్మన్ పదవులను కూటమిలోని మూడు పార్టీలు పంచుకున్నాయి. జనసేన పార్టీకి 9 ఎఎంసీలలో ఛైర్మన్ పదవులు లభించగా, బీజేపీకి 4 ఎఎంసీలలో అవకాశం దక్కింది. మిగిలిన ఛైర్మన్ పదవులను ప్రధానంగా తెలుగుదేశం పార్టీ నాయకులు భర్తీ చేశారు. ఈ విధంగా కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం - మిగతా3లో

## ఎన్నికల 'పవర్ ప్లే'.. ఉచితం అంటూ బీహారీలకు నితీశ్ బంపరాఫర్!



- ఓటర్లను ఆకర్షించేందుకు ప్రభుత్వం, ప్రతిపక్షం.. ప్రజలకు వరాలు
- బీహార్‌లో 125 యూనిట్ల లోపు కరెంటు బిల్లులు వస్తే డబ్బులు చెల్లించాల్సి అవసరం లేదని ఆఫర్
- వచ్చే నెల నుంచే ఇది అమలులోకి



## బనకచర్లపై జగన్ మాటలను చరిత్ర క్షమించదు

- మంత్రి పయ్యావుల కేశవ్
- మన జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు
- కేవలం 100 రోజుల్లోనే హంద్రీనీవా కాల్వ సామర్థ్యాన్ని 12 పంపులకు పెంచాం
- వైకాపా హయాంలో గంప మట్టి కూడా తీయలేని పరిస్థితి నెలకొంది

## బంగ్లాదేశ్‌లో పాక్ తాలిబన్ల నియామకాలు!

- ఉగ్రదాదులకు పాల్పడుతున్న తెహ్రీకే ఈ తాలిబన్ పాకిస్థాన్ ఇప్పుడు తన కార్యకలాపాలను బంగ్లాదేశ్‌కు విస్తరించింది
- భారత్‌కు ఇబ్బందికరంగా మారే అవకాశం




- రెండు రాష్ట్రాలూ బాగుండాలి.. ఇచ్చిపుచ్చుకుందాం: చంద్రబాబు
- మల్యాల నుంచి హంద్రీ-నీవాకు నీటి విడుదల
- గోదావరి జలాలు వాడుకోమని తెలంగాణకు చెప్పాను
- సీమ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం.. హంద్రీ-నీవా కాలువతో 6 లక్షల ఎకరాలకు సాగునీరు..
- 33 లక్షల మందికి తాగునీరు
- భవిష్యత్‌లో శ్రీశైలం నుంచి తిరుమల వరకు కృష్ణా జలాలు
- సీమ ప్రాజెక్టులకు 12 వేల కోట్లు ఖర్చుపెట్టిన ఘనత టీడీపీదే
- మల్యాల వద్ద వేద మంత్రాలతో సీఎం పూజలు.. కృష్ణమ్మకు జలహారతి

**స్వర్ణసాగరం నంద్యాల**

'నీళ్ల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాలకు ఎలాంటి గొడవలూ అవసరం లేదు. ఇచ్చిపుచ్చుకునే రీతిలో వ్యవహరిద్దాం. రెండు రాష్ట్రాలూ బాగుండాలి. అవసర మైతే గోదావరి నీళ్లు వాడుకోమని తెలంగాణకు చెప్పాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. గురువారం నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలంలోని మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద వేద మంత్రాలతో పూజలు చేసి కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. సమావేశంలో సీఎం ప్రసంగించారు. సీమ చరిత్రను తిరగరాయాలని - మిగతా3లో



## అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత

- గత రెండు రోజులుగా నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల కారణం
- యాత్రా మార్గంలో భారీ వర్షాలు కురియనున్నాయని వాతావరణశాఖ హెచ్చరికలు
- కుండపోత వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడే అవకాశం



## ప్రభుత్వంలో కలవాలన్న ఆహ్వానం తర్వాత.. ఫడ్నవీస్‌ను కలిసిన ఉద్ధవ్ ఠాక్రే

- శాసన మండలి చైర్‌పర్సన్ రామ్ షిండే గదిలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, ఉద్ధవ్ ఠాక్రే సమావేశం
- అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడి నియామకం, వివాదాస్పద త్రిభాషా విధానం వంటి అంశాలపై చర్చ

# వాగ్దానాలకు అతీలేదు గతి లేదు



- మందు కావాలని మాత్రం ఆలోచించారు
- 'కూటమి నేతల మెడలు వంచి పాలన చేయించాలనే ఉద్దేశంతోనే బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం చేపట్టాము
- ఐదు కోట్ల మందిపై ప్రమాణం చేసి భవిష్యత్తు గ్యారెంటీ అంటూ బాండ్లు ఇచ్చారు చంద్రబాబు, పవన్ కళ్యాణ్
- ఇచ్చిన వాగ్దానాలను కూటమీ ప్రభుత్వం నెరవేర్చలేదు.

**స్వర్ణసాగరం పశ్చిమ గోదావరి జిల్లా:**

కూటమ ఏడాది పాలనలో ఇచ్చిన హామీలకు చేసిన పాలనకు పొంతన లేదని వైఎస్సార్‌సీపీ ఉయగోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్. బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. జిల్లాలోని ఉండి నియోజకవర్గం ఇంచార్జ్ పీవీఎల్ నరసింహరాజు ఆధ్వర్యంలో బాబు షూరిటీ -మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొత్స సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు, కన్వీనర్ ఉమాబాల, మాజీమంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ చిన్నమిల్లి వెంకటరాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు బొత్స మాట్లాడుతూ.. 'కూటమి నేతల మెడలు వంచి పాలన చేయించాలనే ఉద్దేశంతోనే బాబు షూరిటీ మోసం - మిగతా3లో



## స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25లో ఏపీకి ఐదు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు

- 8వ సారి అత్యంత పరిశుభ్రమైన నగరంగా ఇండోర్
- స్వచ్ఛ సర్వేక్షన్-2025 అవార్డుల కార్యక్రమంలో ఏపీ నుంచి విజయవాడ, తిరుపతి, గుంటూరు, గ్రేటర్ విశాఖపట్నం (జీవీఎంసీ), రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్లు అవార్డులు



## బెంగళూరు తొక్కిసలాటపై ప్రభుత్వం సంచలన నివేదిక

- ఆర్సీబీ, కోహ్లీపై ఆరోపణలు!
- వేడుకలకు సంబంధించి వారు సమాచారం మాత్రమే ఇచ్చారు
- అంతేగానీ.. వేడుకల గురించి ఫార్మట్ ప్రకారం అనుమతులు కోరుతూ ఎలాంటి అభ్యర్థనలు చేయలేదు
- ఇలాంటి ఈవెంట్‌ల కోసం కనీసం ఏడు రోజుల ముందే అనుమతులు తీసుకోవాలి

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# బెంగళూరు తొక్కిసలాటపై ప్రభుత్వం సంచలన నివేదిక

**బెంగళూరు:** ఐపీఎల్-18 సీజన్‌లో రాయల్ బెంగుళూరు ఛాలెంజర్స్ విజయం సాధించి ట్రోఫిని అందుకుంది. అనంతరం, విజయోత్సవాల వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట కారణంగా 11 మంది మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి తాజాగా కాంగ్రెస్ సిద్ధరామయ్య ప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో కీలక విషయాలను వెల్లడించింది. ఈ నివేదికలో ఆర్సీబీ యాజమాన్యంపై ప్రభుత్వం ఆరోపణలు చేసింది. అలాగే, నివేదికలో విరాట్ కోహ్లీ పేరు కూడా ప్రస్తావించడం సంచలనంగా మారింది. తొక్కిసలాటపై ప్రభుత్వం అందించిన నివేదిక ప్రకారం.. 'ఐపీఎల్-18 సీజన్‌లో ఆర్సీబీ విజయం సాధించింది. దీంతో జూన్ మూడో తేదీన ఆర్సీబీ యాజమాన్యం పోలీసులను సంప్రదించి విజయోత్సవ పరేడ్ గురించి చెప్పారు. వేడుకలకు సంబంధించి వారు సమాచారం మాత్రమే ఇచ్చారు. అంతేగానీ.. వేడుకల గురించి ఫార్మట్ ప్రకారం అనుమతులు కోరుతూ ఎలాంటి అభ్యర్థనలు చేయలేదు. ఇలాంటి ఈవెంట్‌ల కోసం కనీసం ఏడు రోజుల ముందే అనుమతులు తీసుకోవాలి. కానీ, అలాంటిదేమీ లేకుండా.. విజయం అనంతరం పోలీసులను సంప్రదించకుండానే ఆర్సీబీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో విక్టరీ పరేడ్ గురించి పోస్టు పెట్టింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగే ఈ వేడుకకు ఉచిత ప్రవేశమని ప్రకటించింది. ఆ తర్వాత.. మరో పోస్టులో విరాట్ కోహ్లీకి సంబంధించిన వీడియోను కూడా పంచుకుంది. అందులో ఆయన ఈ విజయాన్ని బెంగళూరు ప్రజలు, ఆర్సీబీ అభిమానులతో జరుపుకోవాలని ఉందని పేర్కొన్నారు. దీంతో స్టేడియం సామర్థ్యానికి మించి మూడు లక్షల మందికి పైగా హాజరయ్యారు. స్టేడియం చుట్టూ దాదాపు 14 కి.మీ. దూరం





వరకు ప్రజలు గుమిగూడారు. దీంతో మార్గమధ్యలో, స్టేడియం వద్ద పెద్ద మొత్తంలో పోలీసు సిబ్బందిని మోహరించాం. నిర్వాహకులకు సరైన ప్రణాళికలు లేకపోవడం, సంబంధిత అధికారులకు ముందస్తు సమాచారం అందించడంలో విఫలం కావడం వల్లే తొక్కిసలాట జరిగింది. స్టేడియం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు తరలి రావడంతో ఎంట్రీ పాస్‌లు కావాలని నిర్వాహకులు ఎక్స్‌లో పోస్టులు పెట్టారు. దీంతో అప్పటికే అక్కడికి చేరుకున్నవారు గందరగోళానికి గురయ్యారు. గేట్లు తెరిచే క్రమంలో తొక్కిసలాట జరిగింది. మరోవైపు 1,2, 21 గేట్ నంబర్ల వద్ద ప్రజలు బలవంతంగా లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకొని ఉద్రిక్తతలను తగ్గించారు. ఈ క్రమంలో వేడుకను రద్దు చేయాల్సి ఉన్నా, కార్యక్రమాన్ని మాత్రమే కుదించారు అని పేర్కొంది. అయితే, ఈ ఘటనకు సంబంధించి తమ నివేదికను రహస్యంగా ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును అభ్యర్థించింది. అయితే, దాన్ని తిరస్కరించిన న్యాయస్థానం అలాంటి గోప్యతకు చట్టపరమైన కారణాలు లేవని పేర్కొంది.

# బంగ్లాదేశ్‌లో పాక్ తాలిబన్ల నియామకాలు!

**ఇంటర్నెట్‌డెస్క్:** పాకిస్థాన్‌లో ఉగ్రదాడులకు పాల్పడుతున్న తెహ్రీకే ఈ తాలిబన్ పాకిస్థాన్ ఇప్పుడు తన కార్యకలాపాలను బంగ్లాదేశ్‌కు విస్తరించింది. ఈ విషయం భారత్‌కు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. మరోవైపు ఢాకా పాలకులు మాత్రం ఈ విషయాన్ని ఏమాత్రం పట్టించుకోవడంలేదు. ఇటీవల కాలంలో ఇద్దరు బంగ్లాదేశీలు పాక్ మీదుగా అఫ్గానిస్థాన్‌కు చేరుకొన్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. వీరిలో ఒకరు వజీరిస్థాన్‌లో పాక్ సైన్యంతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. మరోవైపు అదే సమయంలో మిలిటెంట్ నెట్‌వర్క్‌లతో సంబంధాలున్న 36 మంది బంగ్లాదేశీయులను మలేసియాలో అరెస్టు చేశారు. హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత స్థానిక జిహాదీ గ్రూపులు బలపడుతున్న వేళ.. టీటీపీ ఇక్కడ చేరింది. జులైలో.. బంగ్లాదేశ్ యాంటీ టెర్రరిజమ్ స్క్వాడ్ షమిన్ మహఫుజ్, ఎండీ ఫైసల్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసింది. వీరికి టీటీపీతో సంబంధాలున్నాయని డెయిలీ స్టార్ పత్రిక పేర్కొంది. ఇప్పటి వరకు కనీసం 8 మంది బంగ్లాదేశ్ వాసులు టీటీపీలో చురుగ్గా ఉన్నట్లు ఆ దేశ ఇంటెలిజెన్స్ గణాంకాలు చెబుతున్నాయి. గతంలో కూడా బంగ్లాదేశ్ వాసులు విదేశీ ఉగ్రసంస్థలతో సంబంధాలు పెట్టుకొన్నారు. 2016లో ఢాకాలో జరిగిన పేలుడులో 22 మంది చనిపోయారు.



**అతడి చరిత్ర మొత్తం నేరమయం**

జులై 14వ తేదీన బంగ్లా యాంటీ టెర్రర్ యూనిట్ షమాని మహఫుజ్‌ను నారాయణ్ గంజ్‌లో అరెస్టు చేసింది. అతడికి టీటీపీతో సంబంధాలు ఉన్నట్లుపేర్కొంది. గతంలో అతడు జమాత్‌ఉల్ ముజాహిద్దీన్ బంగ్లాదేశ్‌లో వ్యవస్థాపకుడు. ఆ తర్వాత జమాత్ ఉల్ అన్సారీ ఫిల్ హిందల్ షరాకియా అనే సంస్థను స్థాపించాడు. 2014లో ఉగ్ర నియమాకాలు చేపట్టినందుకు, 2023లో పేలుడు పదార్థాలు ఉన్నందుకు అతడిని అరెస్టు చేశారు. అతడిని 2024 అక్టోబర్‌లో బెయిల్‌పై విడుదల చేశారు. అతడికి కుకీ-చాన్ నేషనల్ ఫ్రంట్ నేత నాథన్ బోమ్‌తో సంబంధాలున్నాయి. దీనికి చిట్టగాంగ్ హిల్ ప్రాంతంలో ట్రైనింగ్ క్యాంప్‌లు ఉన్నాయి. ఇక తాజాగా అరెస్టు అయిన ఎండీ ఫైసల్ అఫ్గానిస్థాన్‌కు వెళ్లి వచ్చాడు. ఇతడితోపాటు అహ్మద్ జుబైర్ అనే వ్యక్తి ఉన్నా.. అతడు పాక్ ఆర్మీ వజీరిస్థాన్‌లో చేపట్టిన ఆపరేషన్‌లో చనిపోయాడు. వీరిని అఫ్గానిస్థాన్‌లోని ఏరోనాటికల్ ఇంజినీర్ ఇమ్రాన్ హైదర్ టీటీపీలో చేర్చుకొన్నాడు. బంగ్లాదేశ్ నుంచి వచ్చేవారిని జిహాద్‌కు సిద్ధం చేయడంలో అతడిదే కీలక పాత్ర.

# వాకాడు ఏఎంసీ చైర్ పర్సన్‌గా మర్రి ప్రమీల






స్వర్ణసాగరం, కోట/వాకాడు

వాకాడు ఏఎంసీ ఛైర్మన్‌గా కోట మండలం కోట దళితవాడకు చెందిన కోట బిట్-1 ఎంపీటీసీ దారా సురేష్ సతీమణి మర్రి ప్రమీలను నియమిస్తూ గురువారం కూటమి ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది. కూటమి ప్రభుత్వ నామినేటెడ్ పదవుల భర్తీలో భాగంగా **66** వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఖరారు చేసింది. ఈ జాబితాలో ఈమెకు చోటు దక్కింది. మర్రి ప్రమీల ప్రస్తుతం కోట పంచాయతీ **11** వార్డు మెంబరుగా, కోట సీహెచ్సీ అభివృద్ధి కమిటీ మెంబరుగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలో ఈరోజు మర్రి ప్రమీలకు ఏఎంసీ చైర్ పర్సన్ పదవి లభించింది.

కోట బిట్-1 ఎంపీటీసీగా రెండుసార్లు గెలిచి తెలుగుదేశం పార్టీ విధేయులుగా దారా సురేష్ సతీమణి మర్రి ప్రమీలకు పదవి రావడంతో కోట మండల తెలుగుదేశంపార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఇది టీడీపీకి వీరి కుటుంబం చూపిన విధేయతకు దక్కిన గౌరవంగా వాళ్ళు అభివర్ణిస్తున్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఎంపీటీసీ దారా సురేష్, నూతన ఏఎంసీ చైర్ పర్సన్ మర్రి ప్రమీలలు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా కోట పట్టణానికి చెందిన టీడీపీ మైనారిటీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ... టీడీపీ కుటుంబ పట్ల విధేయత కలిగిన దారా సురేష్ కుటుంబానికి సముచిత గౌరవం లభించిందన్నారు. ఏఎంసీ చైర్ పర్సన్‌గా మర్రి ప్రమీలను నియమించడం తమకు ఎంతో సంతోషంగా గర్వంగా ఉందన్నారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు జలీల్ అహ్మద్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కోట పట్టణంలోని గాంధీ బొమ్మ వద్ద బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి తెలుగు తమ్ముళు హంగామా చేసారు

## ప్రజ్ఞానందా చరిత్ర

**చెన్నై :** అంతర్జాతీయ చెస్ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్‌కు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. భారతీయ యువ గ్రాండ్ మాస్టర్ల చేతిలో వరుసగా ఓటమిపాలవుతూ వస్తున్నాడు. గ్రాండ్ చెస్ టూర్ 2025 జాగ్రెబ్ ఈవెంట్‌లో కార్ల్‌సన్‌ను గుకేశ్ చావు దెబ్బ కొట్టగా.. ఇప్పుడు లాస్ వేగాస్‌లో రమేశ్ బాబు ప్రజ్ఞానందా ఓడించాడు. భారతీయులు కొట్టిన ఈ దెబ్బలకు ఇక మాగ్నస్ కార్ల్‌సన్ ఏకంగా చెస్ నుంచి తప్పుకోవడమే మిగిలుందని కామెంటేటర్లు అనడం విశేషం.లాస్ వేగాస్ వేదికగా జరిగిన ఫ్రీ స్టయిల్ చెస్ గ్రాండ్ స్లామ్ టూర్‌లో ప్రపంచ నెంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్‌ను భారత గ్రాండ్ మాస్టర్ రమేశ్ బాబు ప్రజ్ఞానంద ఓడించాడు. 19 ఏళ్ల ప్రజ్ఞానందా ఐదు సార్లు ఛాంపియన్ అయిన కార్ల్‌సన్‌ను కేవలం 39 ఎత్తుల్లోనే ఓడించాడు. నార్వేకు చెందిన గ్రాండ్‌మాస్టర్ కార్ల్‌సన్ ఇటీవల భారత ప్రస్తుత ఛాంపియన్ డి.గుకేశ్ చేతుల్లో వరుస పరాభవాలను చవి చూశాడు.ఈ ఏడాది ఇప్పటికే మూడు టోర్నమెంట్లు గెలుచుకున్న ప్రజ్ఞానంద ఇప్పుడు కార్ల్‌సన్‌ను క్లాసికల్, రాపిడ్, బ్లిట్స్ మూడు ఫార్మాట్లలోనూ ఓడించాడు. కార్ల్‌సన్‌ను ఇలా మూడు ఫార్మాట్లలోనూ ఓడించిన తొలి భారతీయుడిగా ప్రజ్ఞానంద నిలవడం విశేషం. ఈ ఓటమితో పాటు మరో మ్యాచ్‌లో వెస్లీ సో చేతితోనూ ఓడిన కార్ల్‌సన్ ఈ ఈవెంట్‌ను బయటకు వెళ్లిపోయాడు.వైట్ గ్రూప్‌లో ఉన్న ప్రజ్ఞానంద మొదటగా అబ్దుసత్తోరోవత్‌తో జరిగిన మ్యాచ్‌లో డ్రా, తర్వాత అసౌబాయేవా, కీమర్‌పై వరుస విజయాలు సాధించాడు. చివరగా కార్ల్‌సన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఎత్తుగడలు వేస్తూ విజయం సాధించడమే కాకుండా 4.5 పాయింట్లతో గ్రూప్ టాప్‌లో నిలిచాడు.ఫ్రీ స్టయిల్ చెస్ గ్రాండ్ స్లామ్ టూర్‌లో ప్రత్యేకత ఏమిటంటే.. ప్రతి ఆటగాడికి పది నిమిషాల టైమ్ కంట్రోల్ ఉంటుంది. ప్రతి మూవ్‌కు పది సెకన్లు. రెండు గ్రూపులుగా విడిపోయి వైట్ అండ్ బ్లాక్‌లో ప్రతి ఒక్కరూ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో ఎనిమిది మంది ఆటగాళ్లతో ఆడాల్సి ఉంది. టాప్ 4లో నిలిచిన వారి మధ్య టైటిల్ పోరు సాగుతోంది. గురువారం క్వార్టర్ ఫైనల్స్ జరగనుండగా.. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి రెండు లక్షల అమెరికా డాలర్లను బహుమతిగా అందజేయనున్నారు.

## అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత..



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లో కొనసాగుతున్న అమర్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. యాత్రా మార్గంలో భారీ వర్షాలు కురియనున్నాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో పహల్గామ్, బాల్టాల్ మార్గాలలో కొనసాగుతున్న అమర్‌నాథ్ యాత్రను గురువారం(జూలై 17)న ఒకరోజు నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. కుండపోత వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్నందున, ముందు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వివరించారు. శుక్రవారం (జూలై 18)న యాత్ర తిరిగి ప్రారంభమయ్యే ముందు భద్రతా తనిఖీలు నిర్వహించనున్నారని తెలిపారు. కశ్మీర్ డివిజనల్ కమిషనర్ విజయ్ కుమార్ బిధురి మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల కారణంగా, ట్రాక్‌లపై మరమ్మతు, నిర్వహణ పనులు చేపట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. అందుకే గురువారం నాడు ఈ రెండు బేస్ క్యాంపుల మీదుగా పవిత్ర గుహ వైపు వెళ్లేదారిలో ఎటువంటి రాకపోకలను అనుమతించకూడదని నిర్ణయించామన్నారు. పగటిపూట వాతావరణ పరిస్థితులను అనుసరించి శుక్రవారం యాత్ర తిరిగి ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. గందర్‌బాల్ జిల్లాలోని యాత్ర బాల్తాల్ మార్గంలో కొండచరియలు విరిగిపడి ఒక మహిళ మృతిచెందిన నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు యాత్రను ఒకరోజు నిలిపివేసి మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు. అమర్‌నాథ్ యాత్రా మార్గంలోని బాల్తాల్ ప్రాంతంలో అధిక వర్షపాతం కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. వర్షాకాలంలో పర్వత ప్రాంతాలలో ఇటువంటి ప్రమాదాలు పొంచి ఉంటాయని అధికారులు తెలిపారు. జూలై 3న యాత్ర ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు 2.47 లక్షలకు పైగా యాత్రికులు అమర్‌నాథ్ పవిత్ర గుహను సందర్శించుకున్నారు.

## ప్రభుత్వంలో కలవాలన్న ఆహ్వానం తర్వాత.. ఫడ్నవీస్‌ను కలిసిన ఉద్ధవ్ ఠాక్రే



**ముంబై:** మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ను శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే గురువారం కలిశారు. కుమారుడు ఆదిత్య ఠాక్రే కూడా ఆయన వెంట ఉన్నారు. ప్రతిపక్షంలో ఉన్న ఉద్ధవ్ ఠాక్రే పాలకపక్షంలోకి మారాలని అసెంబ్లీ వేదికగా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఆహ్వానించిన ఒక రోజు తర్వాత ఇది జరిగింది. శాసన మండలి చైర్‌పర్సన్ రామ్ షిండే గదిలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, ఉద్ధవ్ ఠాక్రే సమావేశమయ్యారు. సుమారు 20 నిమిషాలపాటు వీరిద్దరూ మాట్లాడుకున్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడి నియామకం, వివాదాస్పద త్రిభాషా విధానం వంటి అంశాలపై చర్చించారు. కాగా, మహారాష్ట్రకు చెందిన వివిధ సంపాదకులు రాసిన వ్యాసాల సంకలనం 'మనకు హిందీ ఎందుకు అవసరం?' అనే పుస్తకాన్ని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌కు ఉద్ధవ్ ఠాక్రే అందజేశారు. త్రిభాషా విధాన నిర్ణయాన్ని సమీక్షించే కమిటీకి నేతృత్వం వహిస్తున్న నరేంద్ర జాదవ్‌కు కూడా ఆ కాపీ ఇవ్వాలని ఆయన కోరారు. మరోవైపు ఉద్ధవ్ ఠాక్రే కుమారుడు, మాజీ మంత్రి ఆదిత్య ఠాక్రే కూడా ఆయన వెంట ఉన్నారు. 1వ తరగతి నుంచి మూడు భాషల విధానాన్ని అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ అనేక మంది జర్నలిస్టులు, సంపాదకులు రాసిన వ్యాసాల సంకలనాన్ని సీఎం ఫడ్నవీస్‌కు అందజేసినట్లు ఆదిత్య ఠాక్రే తెలిపారు.

## షాపింగ్ మాల్‌లో అగ్ని ప్రమాదం.. 50 మంది మృతి

**ఇంటర్నెట్‌డెస్క్:** ఇరాక్ లోని షాపింగ్‌మాల్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో 50 మంది ప్రాణాలు కోల్పోయారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఆల్‌కుట్ ప్రాంతంలో జరిగిన ఈ ప్రమాదం బారినపడి మృతిచెందిన వారిలో పిల్లలు, చిన్నారులే ఎక్కువగా ఉన్నారని పేర్కొన్నాయి. సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చిన దృశ్యాల్లో మాల్‌లో చాలాభాగం మంటల్లో చిక్కుకుపోయినట్లు కనిపించింది (%మీుంంఅజవ టఱతీవ ఫ్ ంష్త్రశీజూజూఱఅస్త్ర ఝశ్రీశ్రీ). ఐదంతస్థుల మాల్‌లో చోటుచేసుకున్న ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. 48 గంటల్లో ప్రాథమిక దర్యాప్తు వివరాలు వెల్లడిస్తామని స్థానిక యంత్రాంగం వెల్లడించింది.



# సీమకు నీళ్ల కష్టాలు ఉండవు..

-మొదటిపేజీ తరువాయి

ఎన్టీఆర్ హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగుగంగకు శ్రీకారం చుట్టారని తెలిపారు. నదుల అనుసంధానం తన జీవితాశయమని.. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి నదులను అనుసంధానం చేస్తే.. రాయలసీమలో కరువనేది ఉండదన్నారు. హంద్రీ-నీవా ద్వారా నీరు 600 కిలోమీటర్లు ప్రవహించి చిత్తూరు జిల్లా కుప్పం వరకు వెళ్తుందన్నారు. దీని ద్వారా సీమలోని 6 లక్షల ఎకరాలకు సాగునీరు.. 33 లక్షల మందికి తాగునీరు అందుతుందని చెప్పారు. ఫేజ్-1లో కర్నూలు జిల్లాలో 77,094 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 2,906 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు.. మొత్తం 1,98,000 ఎకరాలకు నీరు అందుతుందన్నారు. ఫేజ్-2లో అనంతపురం జిల్లాలో మరో 33,617 ఎకరాలు, శ్రీసత్యసాయి జిల్లాలో 37,500 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు.. వెరసి 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. భవిష్యత్‌లో శ్రీశైలం నుంచి తిరుమల వెంకన్న వరకు కృష్ణా జలాలను తీసుకెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రులు పయ్యావుల కేశవ్, ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్‌రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఎమ్మెల్యేలు గిత్తా జయసూర్య, గౌరు చరిత, భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖరరెడ్డి, గుమ్మనూరు జయరాం, కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా, టీడీపీ, బీజేపీ నేతలు పాల్గొన్నారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

**ఒక్క చాన్స్ ఇస్తే..**

ఒక్క చాన్స్ పేరుతో అధికారం కట్టబెడితే.. ఆ నేత అధికార దాహంతో బాదుడే బాదుడు, నరకుడే..నరుకుడు అనే విధంగా పాలన చేశారు. ఐదేళ్లలో ప్రాజెక్టులను పట్టించుకోలేదు. కనీసం రూ.2 వేలు కోట్లు కూడా ఖర్చు చేయలేదు. సీమ ప్రాజెక్టులకు రూ.12 వేల కోట్లు ఖర్చుపెట్టిన పార్టీ టీడీపీ. గత ఏడాది అధికారంలోకి రాగానే హంద్రీ-నీవాకు ఏకంగా రూ.3,890 కోట్లు కేటాయించి.. 120 రోజుల్లో పనులు పూర్తి చేశాం. మరో 15 రోజుల్లో సీమలోని అన్ని చెరువులను నీటితో నింపే బాధ్యత నాది.

రతనాలసీమగా మారుస్తాం..

రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులను పూర్తి చేయడమే కాదు.. దానిని రతనాలసీమగా మార్చి రాష్ట్రానికే మణిహారంగా తయారుచేస్తా. హార్టికల్చర్ హబ్‌గా మారుస్తా. సీమ జిల్లాలను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేస్తా. ఓర్వకల్లు-లేపాక్షి మధ్య ఎలక్ట్రానిక్స్, రక్షణ, ఏరోస్పేస్ పరిశ్రమలు తెస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌ల కోసం రూ.5,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటుచేసి దేశం మొత్తానికీ సరఫరా చేస్తాం. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం. కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం త్వరలోనే మొదలుపెడతాం. సీమలో ప్రతి ఎకరాకు నీరు ఇచ్చి.. కనీసం రెండు మెట్ట పంటలు వేసుకునేలా చర్యలు తీసుకుంటాం. వేదవతి ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి.. ఆలూరు, ఆదోని, మంత్రాలయం నియోజకవర్గాలకు సాగునీరు ఇస్తాం. గోరకల్లు మరమ్మతులకు రూ.96 కోట్లు ఒస్తాం. అలగనూరు జలాశయాన్ని రూ.36 కోట్లతో పూర్తి చేస్తాం. మిట్టూరులో లిఫ్ట్ ఇరిగేషన్ కింద కలవందలపాడు, హంద్రీ-నీవా కాలువ నుంచి 19వ కిలోమీటర్‌లో ఒక లిఫ్ట్ పెడితే 6 వేల ఎకరాలు సుభిక్షమవుతాయని రైతులు చెప్పారు. దీని కోసం రూ.60 కోట్లు విడుదల చేస్తాం. ఇవన్నీ చేయాలంటే ప్రజల సహకారం ఎప్పటికీ ఉండాలి.

**కృష్ణమ్మ పరవళ్లు**

చంద్రబాబు నీటిని విడుదల చేయడంతో హంద్రీ-నీవా పొడవునా కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. సీమ రైతులతోపాటు కూటమి శ్రేణుల సంతోషం రెట్టింపైంది. తరలివచ్చిన రైతులు, టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సాగునీటి సంఘాల నేతలు తదితరులతో నందికొట్కూరు కిక్కిరిసింది.

## వాగ్దానాలకు అతీలేదు గతి లేదు

-మొదటిపేజీ తరువాయి

గ్యారంటీ కార్యక్రమం చేపట్టాము. ఐదు కోట్ల మందిపై ప్రమాణం చేసి భవిష్యత్తు గ్యారెంటీ అంటూ బాండ్లు ఇచ్చారు చంద్రబాబు, పవన్ కళ్యాణ్. ఇచ్చిన వాగ్దానాలను కూటమీ ప్రభుత్వం నెరవేర్చలేదు. మూడు సిలిండర్లని ఒక సిలిండర్ ఇచ్చారు. సూపర్ సిక్స్ హామీల గురించి అడిగితే నాలికమందం అంటున్నాడు చంద్రబాబు. చంద్రబాబు మాయగాడు.. మాయగాడికి తోడు ఒక మోసగాడు తోడయ్యాడు. ఎప్పుడు ఎన్నికల్లో గెలిచిన ప్రజలను మోసం చేయడమే వారి ఉద్దేశం. ప్రజలకు ఐదువేళ్లు నోట్లోకి వెళ్లడం కావాలి.. మందు కాదు. చంద్రబాబు ప్రజలకు మందే కావాలని ఆలోచించాడు. రైతులకు పెట్టుబడి సాయం ఇప్పటి వరకు ఇవ్వలేదుచంద్రబాబు 100 అబద్ధాలు ఆడితే లోకేష్ 200 అబద్దాలు ఆడుతున్నాడు. చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలకు అతీలేదు గతి లేదు. అడిగితే ఒకరేమో నాలికమందమని ఇంకో ఆయన ఏమో తాటతీస్తాను మక్కెలు ఇరగ కొడుతాను అంటున్నాడు. ఐదు లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలు మానేశారు ఈ రాష్ట్రంలో.. ఇది వాస్తవం. ఆడబిడ్డ నిధి 1500.. ఎప్పటినుండి ఇస్తారు. పి-4 పేరుతో అభివృద్ధి పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారు.' అని బొత్స మండిపడ్డారు.

## బనకచర్లపై జగన్ మాటలను చరిత్ర క్షమించదు



**నందికొట్కూరు:** రాయలసీమలో అరాచకం సృష్టించాలని మాజీ సీఎం జగన్ చూస్తున్నారని ఏపీ ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మన జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. బనకచర్లపై జగన్ మాటలను చరిత్ర క్షమించదన్నారు. నంద్యాల జిల్లా మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద హంద్రీనీవా కాల్వకు సీఎం చంద్రబాబు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పయ్యావుల మాట్లాడారు. " కేవలం 100 రోజుల్లోనే హంద్రీనీవా కాల్వ సామర్థ్యాన్ని 12 పంపులకు పెంచాం. వైకాపా హయాంలో గంప మట్టి కూడా తీయలేని పరిస్థితి నెలకొంది. జగన్ మళ్లీ పాలెగాళ్ల సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది మా పార్టీయే. మీ వైపు ఎంతమంది మారినా.. మా వైపు ఒకే నాయకుడు ఉన్నారు. వైకాపా నేతలు రౌడీ రాజకీయాలు చేస్తున్నారు" అని పయ్యావుల కేశవ్ విమర్శించారు.జ

## రైతులకు కొత్త నేతలు..

-మొదటిపేజీ తరువాయి

చేస్తూ నియామకాలు జరిగాయి.

**సామాజిక వర్గాలకు ప్రాధాన్యత**

ఈ 66 ఛైర్మన్ పదవుల్లో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించారు. బీసీ (బ్యాక్‌వర్డ్ క్లాసెస్) వర్గానికి 17 పదవులు, ఎస్సీ (షెడ్యూల్డ్ క్యాస్ట్) వర్గానికి 10 పదవులు, ఎస్టీ (షెడ్యూల్డ్ ట్రైబ్స్) వర్గానికి 5 పదవులు, మైనారిటీలకు 5 కేటాయించారు. ఈ విధంగా సమాజంలోని వివిధ వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం లభించేలా చర్యలు తీసుకున్నారు.

**మహిళలకు పెద్దపీట**

ఈ నియామకాల్లో మహిళలకు ప్రత్యేక గుర్తింపు లభించింది. మొత్తం 66 ఛైర్మన్ పదవుల్లో 35 చోట్ల మహిళలు ఉండటం విశేషం. ఇది మహిళా సాధికారతకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను సూచిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ పదవుల ద్వారా మహిళలు నాయకత్వ బాధ్యతలు స్వీకరించనున్నారు.

**ఎఎంసీల ప్రాముఖ్యత**

అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలు రైతులకు వారి ఉత్పత్తులకు సరైన ధరలు అందేలా, మార్కెట్ వ్యవస్థను నియంత్రించేలా పనిచేస్తాయి. ఈ కమిటీలు రైతులకు, వ్యాపారులకు మధ్య వారధిగా ఉంటాయి. కూటమి ప్రభుత్వం ఈ నియామకాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తోంది.

## అమరావతికి మైక్రోసాఫ్ట్



**విజయవాడ :** ఏపీకి గుడ్ న్యూస్. మరో దిగ్గజ పరిశ్రమ ఏపీకి రానుంది. ప్రపంచ ప్రఖ్యాత సంస్థ మైక్రోసాఫ్ట్ అమరావతి క్వాంటం వ్యాలీకి వస్తోంది. ఈ మేరకు ఆ సంస్థ పసరత్తు ప్రారంభించింది. క్వాంటం కంప్యూటర్ తీసుకురానుంది. ఇందుకు సంబంధించి అధికారులతో చర్చలు కూడా జరిగాయి. త్వరలో ఏపీ ప్రభుత్వం, మైక్రోసాఫ్ట్ మధ్య ఎంవోయూ కుదరనుంది. ఇప్పటికే ఐబీఎం 156 క్యూబిట్ల సామర్థ్యంతో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఇప్పుడు ఐబీఎం బాటలోనే మైక్రోసాఫ్ట్ నడవనుంది. ఐబీఎం సంస్థ క్వాంటం కంప్యూటర్ కు భిన్నంగా మైక్రోసాఫ్ట్ మరో క్వాంటం కంప్యూటర్ ఉండనుంది.సాంకేతికంగా అత్యున్నతంగా క్వాంటం కంప్యూటర్లుసేవలందించునున్నాయి. వీటిలో సూపర్ కండక్టింగ్, ట్రాప్డ్ అయాన్, ఫోటానిక్, టోపో లాజికల్, న్యూట్రల్ ఆటమ్ లు ఉన్నాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీలో మైక్రోసాఫ్ట్ కొత్త భవనం కట్టనుంది. ఇది నాలుగు వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. అయితే ఈ భవనం మైక్రోసాఫ్ట్ కడుతుందా? ప్రభుత్వం కట్టి ఇస్తుందా అన్నది తెలియడం లేదు. ఎంవోయూ సమయంలో దీనిపై స్పష్టత రానుంది.వాస్తవానికి అమెరికాలోని మైక్రోసాఫ్ట్ ప్రధాన కార్యాలయంలో 50 క్యూ బిట్స్ సామర్థ్యంతో క్వాంటం కంప్యూటర్ ను ఏర్పాటు చేసింది. అయితే క్వాంటం టెక్నాలజీ పై ఏపీ ప్రభుత్వం మొగ్గు చూపుతున్న నేపథ్యంలో అమరావతిలో పరిశోధనా కేంద్రం కోసం ఎంచుకుంది. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ హైదరాబాదులో ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేసుకున్న సంగతి తెలిసిందే. అమరావతి క్వాంటం వ్యాలీలో 90 లక్షల చదరపు అడుగుల సదుపాయాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో 40 చదరపు అడుగులు ఐబీఎం కోసం, ఐటీ హార్డ్వేర్ తయారీ కంపెనీల కోసం ఒక భవనాన్ని నిర్మించాలని నిర్ణయించింది. అయితే ఇప్పుడు మైక్రోసాఫ్ట్ వస్తుండడంతో ప్రపంచ దిగ్గజ సంస్థల చూపు అమరావతి పై పడే అవకాశం ఉంది.ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ అమెజాన్, అయాన్ క్యు వంటి సంస్థలు క్వాంటం కంప్యూటింగ్ రంగంలో అనేక సాంకేతికలపై పరిశోధనలు చేస్తున్నాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీకి సంబంధించి అనుకూల వాతావరణం ఏర్పాటు చేయాలన్నది చంద్రబాబు టార్గెట్. తద్వారా ప్రపంచంలో క్వాంటం ద్వారా రాణించాలనుకుంటున్న దిగ్గజ సంస్థలను తన వైపు తిప్పుకోవాలన్నదే చంద్రబాబు లక్ష్యం. మైక్రోసాఫ్ట్ లాంటి దిగ్గజ సంస్థ అమరావతికి వస్తే మాత్రం.. ఒక విధంగా చెప్పాలంటే అనుకూల వాతావరణం ఏర్పాటు అవుతుంది. స్వల్ప కాలంలోనే అమరావతి క్వాంటం వ్యాలీ అంతర్జాతీయ స్థాయికి ఎక్కడం ఖాయం.

# నమ్మించి...వంచించి...హత్య చేశారు

### నెల రోజుల ముందుగానే పథకం
### సంచలన విషయాలు బయటపెట్టిన రాయుడి అమ్మమ్మ

స్వర్ణసాగరం-శ్రీకాళహస్తి





వినుత మాజీ డ్రైవర్ రాయుడును నెల రోజుల కిందటే అంతమొందించేందుకు పథకం వేశారనీ, నమ్మించి.. వంచించి.. హింసించి హత్య చేసినట్లుగా రాయుడి అమ్మమ్మ రాజేశ్వరమ్మ గురువారం ఓ మీడియాకిచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ క్రమంలో ఆమె సంచలనమైన విషయాలు బయటపెట్టారు. ఈ నెల 7వ తేదీ జనసేన కార్యకర్త, శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ మాజీ ఇంచార్జి వినుత మాజీ డ్రైవర్ శ్రీనివాసులు అలియాస్ రాయుడు(22) హత్యకు గురైన సంగతి అందరికీ తెలిసిందే. ఆయన మృతదేహం చెన్నై నగరంలోని కూవం నదిలో లభ్యమవగా సెవెన్ వెల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి ఈ నెల 12వ తేదీన వినుత దంపతులతో పాటు మరో ముగ్గురిని నిందితులుగా చేర్చి రిమాండ్ కు పంపారు. అయితే రోజులు గడిచే కొద్దీ రాయుడు హత్య చుట్టూ రాజకీయరంగు అలుముకుంటున్న నేపథ్యంలో రాయుడి అవ్వ రాజేశ్వరమ్మ గురువారం ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూ సంచలనాన్ని రేకెత్తించింది. ఆ వివరాలు ఆమె మాటల్లో..వినుతకు సంబంధించిన రాజకీయ అంశాలను, వ్యక్తిగత సమాచారాన్ని రాయుడు ఇతరులకు చేరవేస్తున్నాడనీ, ప్రతిగా ఓ పార్టీ నుంచి అతనికి రూ.30 లక్షలు ముట్టాయని వినుత దంపతులు తెలిపారు. అంతేకాకుండా తన బెడ్ రూమ్ లో రాయుడు ఫోను కెమెరా ఆన్ చేసి ఉంచిన విషయాన్ని తాను గుర్తించాను. ప్రశ్నించినందుకు గోడ దూకి పారిపోయే ప్రయత్నం చేయగా కాలు విరుచుకున్నాడు. ఆ విషయం నీకు చెప్పాలని ఇంటికి పిలిపించామని వినుత దంపతులు తనతో చెప్పినట్లు రాజేశ్వరమ్మ తెలిపారు. రాయుడు కాలు బాగయ్యే వరకు ఇక్కడే ఉంటాడనీ, మీరు కంగారు పడాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పి పంపారని అన్నారు. తీరా మూడో దశ కట్లు విప్పాక ఓ జనసేన కార్యకర్త వచ్చి తనతో పాటు రేణిగుంటలోని వినుత నివాసానికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆ సందర్భంగా వినుత దంపతులు రాయుడు చేసిన తప్పులను ఎత్తిచూపుతూ ఆడియో మెసేజ్ లు, వీడియోలు, కాల్ డేటాలను తనకు చూపించారని చెప్పారు. ఇలాంటి చెత్త పనులు చేసిన వాడిని ఎలా వదిలేయాలంటూ తనను ప్రశ్నించినట్లు వివరించారు. పెద్ద మనసు చేసుకొని వదిలేయాలంటూ, తమ బిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలని వినుత దంపతుల కాళ్లా వెళ్లా పడ్డానని అన్నారు. దీంతో వారు చివరి హెచ్చరిక చేస్తూ ఎక్కడికైనా దూరంగా పారిపో అంటూ రూ.2 వేలు రవాణా చార్జీలు రాయుడికి ఇచ్చారని అన్నారు. ఇదే క్రమంలో ఓ లాయర్ ను తీసుకొచ్చి తమకు రాయుడుకు సంబంధం లేనట్టుగా ఓ బాండు రాసుకున్నారనీ, అదేవిధంగా రెండు తెల్ల కాగితాలపైన కూడా సంతకాలు చేయించుకున్నట్లు తెలిపారు. ఎందుకు అని అడిగితే తమ భద్రత కోసమని వివరించినట్లు చెప్పారు. తదనంతరం వారే ఏర్పాటుచేసిన రెండు ఆటోలలో తాము రేణిగుంట బస్టాండ్ వరకు చేరుకున్నట్లు వివరించారు. అయితే రాయుడు తమతో కాకుండా దూరంగా వెళ్లిపోతున్నట్లు ఆటోలో ముందుకు సాగిపోయాడని చెప్పారు. దీంతో తమ బిడ్డ ఎక్కడైనా క్షేమంగా ఉంటాడు లే అని ఇంటికి చేరుకున్నామని అన్నారు. అయితే మూడు రోజులైనా రాయుడి నుంచి ఎలాంటి ఫోన్ రాకపోవడంతో ఎలాగైనా తమ బిడ్డ ఆచూకీ కనిపెట్టాలని వినుత దంపతులను కోరినట్లు ఆమె తెలిపారు. రాయుడుతో మాకే సంబంధమనీ, అయినా రెండు మూడు రోజుల్లో చేస్తాడులే అని సమాధానమిస్తూ ఇంటికి తిప్పి పంపారని చెప్పారు. వారు చెప్పినట్లుగానే రాయుడు ఫోన్ చేశాడనీ, చెన్నైలోని ఓ ఫ్రెండ్ ఇంట్లో క్షేమంగా ఉన్నట్లు చెప్పుకొచ్చాడని రాజేశ్వరమ్మ తెలిపారు. ఇదిలా ఉండగానే ఈ నెల 8వ తేదీన జనసేనకు చెందిన ఒక కార్యకర్త వచ్చి వినుత దంపతులు మిమ్మల్ని తీసుకురమ్మన్నారని చెప్పి కారులో ఎక్కించుకుని పోయాడని అన్నారు. ఎక్కడికైనా అడిగినా చెప్పలేదనీ, తీరా కారు నేరుగా చెన్నై లోని ఓ పోలీస్ స్టేషన్ వద్ద ఆగిందని అన్నారు. చెన్నైలో సచ్చేవోడు చేతిపై నా పేరు ఎందుకు రాసుకుని సచ్చాడని అక్కడే పోలీస్ స్టేషన్లో ఉన్న వినుత లో వాపోయిందని అన్నారు. అప్పటికి మనవడు చెన్నైలో ఉన్నాడు కదా..! అందుకు అలా అని ఉంటుందని భ్రమపడినట్లుగా రాజేశ్వరమ్మ తెలిపారు. వినుత దంపతులతో పాటు శివకుమార్, గోపి, దస్తగిరి కూడా అక్కడే ఉండడంతో మనవడుని కూడా చూపించాలని అర్థించానని అన్నారు. ఇదంతా వింటున్న ఓ పోలీసు అధికారి తన ఫోన్ లో రాయుడి మృతదేహాన్ని చూపించడంతో కాళ్లు చేతులు ఆడక మాట పడిపోయిందని అన్నారు. రాయుడు చెన్నై వెళ్లినట్లు తిరిగి రేణిగుంటకు తీసుకొచ్చి నిర్బంధించి విచారించినట్లుగా వినుత భర్త చంద్రబాబు పోలీసులకు చెప్పారని ఆమె అన్నారు. ఈ క్రమంలో తీవ్ర అనారోగ్యానికి గురైన రాయుడు నిర్బంధంలోనే మరణించినట్లుగా పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చాడని అన్నారు. అంతా నమ్మించి.. వంచించి.. హింసించి రాయుడిని హత్య చేశారని ఆమె మీడియా ఎదుట వాపోయారు. నిందితులకు కఠిన శిక్షపడేలా చెన్నై పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఇంత జరుగుతున్న జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నుంచి కనీస స్పందన లేకపోవడం బాధాకరమని ఆమె పోయారు.

### నాకెలాంటి సంబంధం లేదు: ఎమ్మెల్యే బొజ్జల



రాయుడి హత్య, వినుత రాజకీయ వ్యవహారాల విషయంలో తనకు ఎలాంటి సంబంధం లేదని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తిరుమల వెంకన్న సాక్షిగా స్పష్టం చేశారు. వైసిపి నేతలు తలపై దృశప్రచారం చేస్తున్నారని అన్నారు. కుటుంబం.. దేవుడు సాక్షిగా ఈ విషయాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు.

### భద్రత కల్పించండి: కీర్తన, రాయుడి చెల్లి



రాయుడు హత్య కేసులో అతని చెల్లెలు కీర్తన శ్రీకాహస్తి కాళహస్తి డీఎస్పీకి గురువారం ఫిర్యాదు చేసింది. వినుత వర్గం నుంచి తమకు ప్రాణహాని ఉందనీ, భద్రత కల్పించాలని కోరింది. తప్పు నుంచి బయటపడేందుకు వినుత వర్గం రూ.30 లక్షలు ఆఫర్ చేసిందన్నారు. రాయుడుపై సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలు తప్పనీ, తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. రాయుడి హత్యలో మరింత మంది హస్తం ఉండే అవకాశం ఉందన్న అనుమానాలున్నాయని తెలిపారు. అలాగే పవన్ కళ్యాణ్ స్పందించి న్యాయం చేయాలని, ఆయనతో మాట్లాడే అవకాశం కల్పించాలని మీడియా ద్వారా విజ్ఞప్తి చేసింది.

# “సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్..”

## “ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ కూటమి ప్రభుత్వం విజయాలను వివరిస్తున్న ఎమ్మెల్యే..”

## “సుపరిపాలనకు తొలి అడుగు - ప్రజల ఇంటి వద్దకే పాలన : పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్..”

స్వర్ణసాగరం తవణంపల్లె జులై-17

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గంలో జోరుగా సాగుతుంది. తవణంపల్లె మండలం, ఎగువ తడకర, ఎల్.యన్.పురం, గాజులపల్లె, రామనాధంపురం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పూతలపట్టు శాసన సభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అరగొండ రోడ్డు నుండి లక్ష్మీ నారాయణపురం వరకూ 59 లక్షలతో నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యేకి మండల నాయకులు, కార్యకర్తలు గజమాలలు, దుశ్శాలువతో సత్కరించగా, మహిళలు మంగళ హారతులుతో స్వాగతి ంచారు.





ఇంటింటికి వెళ్ళి ఏడాది కాలంలో కూటమి ప్రభు త్వం సాధించిన విజయాలు, అబి వృద్ధి, సంక్షేమ పధకాలను ప్ర జలకు వివరిస్తూ.. వాటికి సం బంధించిన కరపత్రాలను పం చుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ.. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అనేది కేవలం కార్యక్రమం కా దని.. ఇది ప్రభుత్వ సంకల్పం.. ప్రజల ఇంటి వద్దకే పాలన తీసుకెళ్ళాలని లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమం” అని తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి బాట పట్టిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మాట తప్పకుండా ఏడాది కాలంలోనే 80 శాతం పూర్తి చేసి ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం గెలిచిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరి నోట ఇది మంచి ప్రభుత్వం అనే మాట వినిపిస్తుందని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి మధుకుమార్ యాదవ్, క్లస్టర్ ఇంఛార్జ్ ఎం.ఆర్.సీ.మోహన్ నాయుడు, సునీల్ చౌదరి, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు దిలీప్ కుమార్, కొండ్రాజుకాలువ సర్పంచ్ పరంధామ నాయుడు, నాయకులు ప్రవీణ్ కుమార్, పట్నం గోపి, తవణంపల్లె మహిళ అధ్యక్షురాలు చిట్టెమ్మ, మాజీ జెడ్పీటీసీ కోదండయ్య మరియు మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# “గాజులపల్లె గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్..”

స్వర్ణసాగరం తవణంపల్లె జులై-17

పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లె మండలం, గాజులపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గురువారం ప్రారంభించారు. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా “పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్” చేతుల మీదుగా గాజులపల్లె గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అంతకుముందు గాజులపల్లెలో ఎమ్మెల్యేకు మండల నాయకులు, స్థానిక నాయకులు పూలమాలు, దుశ్శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ప్రజలతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్ని సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను





ఆదేశించారు. తవణం పల్లె మ ండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మ ధు కుమార్ యాదవ్, బంగారుపాలెం మార్కెట్ కమిటీ చైర్మన్ భా స్కర్ నాయుడు, తవణంపల్లి క్లస్టర్ ఇంఛార్జ్ సునీల్ చౌద రి, మోహన్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు గాలి దిలీ ప్ కుమార్, కొండ్రాజుకాలువ సర్పంచు పరంధామ నాయు డు, నాయకులు ప్రవీణ్ కుమార్, పట్నం గోపి, తవణంపల్లె మ ం డ ల మహిళ అధ్యక్షురాలు చిట్టెమ్మ, మాజీ జెడ్పీటీసీ కోదం డ య్యమండలనాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## ఏడు లక్షలు జడ్పీ నిధులతో అభివృద్ధి పనులు



ఐరాల ,జులై 17 స్వర్ణ సాగరం:

ఐరాల మండలం జడ్పీ నిధులతో అభివృద్ధి పనులు. మండలంలోని పుల్లూరు పంచాయతీ, మట్టపల్లి హెచ్ డబ్ల్యు గ్రామంలో, ఎన్. మిట్టూరు, భీమనేని వారి పల్లి పంచాయతీ కొత్త పంప్ సెట్ ,పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ చొరవతో జడ్పీ నిధులు, ఐరాల జడ్పిటిసి వి .సుచిత్ర కన్నయ్య నాయుడు ఏడు లక్షల రూపాయలు వ్యయంతో నీటి బోరు కు సంబంధించి పరికరాలను అమర్చారు, ఈ కార్యక్రమంలో ఐరాల మండలం మండలాధ్యక్షుడు గంగారావు హరిబాబు నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ ఈ నందకుమార్, పుల్లూరు పంచాయతీ సర్పంచ్ మునిరత్నం, ఎన్ మిట్టూరు భీమనేని వారి పల్లి పంచాయతీ సర్పంచ్ దయానంద, పీజీ .ఆనంద్, ఈ. ఎ సురేష్, బోర్ మోటర్ మెకానిక్ జై కృష్ణ, గ్రామస్తులు ,తదితరులు ఉన్నారు.

## నేడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతం చేయండి వి.సుచిత్ర కన్య నాయుడు

ఐరాల, జులై 17 స్వర్ణ సాగరం



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి వి . సుచిత్ర కన్నయ్య నాయుడు, శుక్రవారం ఐరాల మండలం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఉదయం 8 గంటలకు వై. ఎస్ ,గేట్ లో కార్యక్రమం ప్రారంభించి, కామినాయన పల్లి, కామినాయనపల్లి హెచ్ డబ్ల్యు, కస్తూరినాయన పల్లి, చిన్న వెంకటం పల్లి హెచ్ డబ్ల్యు, మట్టపల్లి హెచ్ డబ్ల్యు, చింతగుప్పలపల్లి, నిర్వహించనున్నారు. మండల పరిధిలోని రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, మండల, అనుబంధ కమిటీ నాయకులు , ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ ఇన్చార్జులు గ్రామ కమిటీ అధ్యక్షులు యూనిట్ ఇన్చార్జులు భూత్ ఇ న్చార్జులు వివిధ హొదాలో ఉన్న ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కా ర్యకర్తలు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఐరా ల మండలం తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి వి. సుచిత్ర కన్నయ్య నాయుడు తెలియజేశారు.

## రెండు కాళ్లులేని వికలాంగుడికి ? 1,00,000 ఆర్థిక సహాయం ప్రకటించి



### జిరాక్స్ షాప్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తానని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మానవత్వం చాటారు

పోలవరం స్వర్ణ సాగరం

మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఓ వికలాంగుడి ఆవేదనతో చలించడంతో, తన సహనాన్ని చాటారు.రంపచోడవరం నియోజకవర్గం, అడ్డతీగల మండలానికి చెందిన ఒక వికలాంగుడు తాను ఉపాధి లేక బ్రతుకు సాగించడం కష్టంగా ఉందని, రెండు కాళ్లులేని తాను సాయం కావాలంటూ ఎమ్మెల్యే వద్ద అర్జీ పెట్టుకున్నాడు. దీనిని గమనించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చలించిపోయి, జనసేనాని పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ?1 లక్ష ఆర్థిక సహాయం ప్రకటించారు.ఆ డబ్బుతో జిరాక్స్ షాప్ ఏర్పాటు చేసి, సుస్థిర ఉపాధి వచ్చేలా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష తో ఫోన్‌లో మాట్లాడి, ఆ వికలాంగుడికి మరింత సహాయం అందేలా చూడాలని కోరారు.ఈ సందర్భంలో ఆ వికలాంగుడు, “నా జిరాక్స్ షాప్‌కు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేరు పెట్టుకుంటాను,” అంటూ ఆనందాన్ని వ్యక్తం చేశాడు. ఎమ్మెల్యే మానవత్వానికి కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ప్రశంసలతో మేళవించారు.

## “ప్రజా విశ్వాసం చూరగొన్న కూటమి ప్రభుత్వం”



### సుపరిపాలన ప్రచారంలో టిడిపి అధ్యక్షులు కొణతం

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 17

మండలంలోని కోడూరు గ్రామంలో గురువారం సుపరిపాలన లో భాగంగా తొలి అడుగు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కొణతం రఘు బాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజా విశ్వాసం పొందడాన్ని ఆయన గుర్తు చేశారు

సర్వేపల్లి నియోజకవర్గం లో శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు ఇంటింటికి వివరించడంలో కృషి చేయడాన్ని ఆయన అభినందించారు

ఈ ప్రచారంలో టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర యూనిట్ ఇన్ చార్జ్ తమ్మి రెడ్డి వెంకటేశ్వర్లు బూత్ ఇన్ చార్జ్ తమ్మి రెడ్డి రవి కూటమి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## గణనాధుని సేవలో కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కామేశ్వరరావు



కాణిపాకం, జూలై 17 స్వర్ణ సాగరం

గణనాధుని సేవలొ కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కామేశ్వరరావు.కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కామేశ్వరరావు , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద ప ండితులచే ఆశీర్వాదం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అం దజేసిన దేవస్థానం ఈవో పెంచల కిషోర్ , కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక , ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోద ండపాణి, సీ.ఐ శ్రీధర్ నాయుడు,ఐరాల డిటి మహేష్, చిత్తూరు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు,

## "నియంత్రణలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు"




### ఆక్వా హేచరీలకు ఫీడ్ దుకాణాలకు మత్స్యశాఖ అధికారుల హెచ్చరిక

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 17**

ఆక్వా హేచరీలు ఫీడ్ దుకాణాల పై మత్స్యశాఖ టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు జరిపారు. కోడూరు తీర ప్రాంతంలోని షోర్ లైన్ శ్రీపా ఆక్వా ఫ్రేమ్ కంపెనీలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మహాలక్ష్మి పురం లోని సహస్ర ఫీడ్ దుకాణానికి

రూ 25 వేలు పెనాల్టీ విధించారు. ఈ తనిఖీలలో జిల్లా ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టర్ షేక్ చాంద్ భాషా తోటపల్లి గూడూరు ఎఫ్ డివో పూజిత ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రణతి ఫ్లోరా చెన్నై ఆక్వా అథారిటీ ఆఫీసర్ దివాకర్ విజయవాడ ఏం పేడ అథారిటీ అధికారి స్వదీప్ గ్రామ సహాయకులు సుప్రియ రంజిత్ ఉన్నారు

## కోడూరులోఅపోలో వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



### సెయిల్ (ఎస్ ఈ ఐ ఎల్) వితరణ

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 17**

మండలంలోని కోడూరు వృద్ధాశ్రమంలో గురువారం seil ఎనర్జీ ఆఫ్ ఇండియా కంపెనీ ఆధ్వర్యంలో నెల్లూరు అపోలో వైద్యశాల వైద్యుల ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అవసరమైన వారికి చికిత్సలు జరిపి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరంలో అపోలో వైద్యులుseil ప్రతినిధులు ఉన్నారు

## పశు పోషణలో జాగ్రత్తలు అవసరం



### ఏడి గోవర్ధన్ రెడ్డి

**స్వర్ణ సాగరం ఓజిలి జూలై 17:**

వర్షాలు కురువనున్న నేపథ్యంలో పశు పోషణలో జాగ్రత్తలు ఎంతో అవసరమని అసిస్టెంట్ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ర్రీచా ఆధ్వర్యంలో నోకియా సహకారంతో ఓజిలి మండలంలోని కుందాం పంచాయతీ పరిధిలో పశు పోషణపై ఒక కార్యక్రమాన్ని అసిస్టెం ట్ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పశుపోషణలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ముఖ్యంగా ఆవులు, ఎద్దులు, గొర్రెలు, కోళ్ళు మొదలైన జంతువుల పట్ల శ్రద్ధ చూపకపోతే వాటి ప్రాణాలకు ముప్పు కలగొచ్చని చెప్పారు. అంతేగాక సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తూ, అలాంటి కార్యక్రమాలలో అందరూ పాల్గొని మన ఆరోగ్యానికీ, జంతువుల ఆరోగ్యానికీ దోహదపడేలా చూడాలని సూచించారు.జెడ్ బి ఎం ఎఫ్ రిసోర్స్ పర్సన్ జైతూన్ బీ మాట్లాడుతూ సహజంగా లభించే ఎరువుల ద్వారా పండించిన పచ్చగడ్డి పశువులకు ఆహారంగా ఇవ్వాలని సూచించారు.సర్పంచ్ ఎద్దుల కనకదుర్గాలణి, రాజారామిరెడ్డిలు మాట్లాడుతూ ఇలాంటి మరికొన్ని కార్యక్రమాలు మా గ్రామంలో నిర్వహించాలని కోరారు. ఇక్కడ ఏర్పాటు చేసిన స్మార్ట్‌పూర్ సెంటర్ మా పంచాయతీకి ఎంతో ఉపయోగపడుతోందని చెప్పారు.రీచా సూపర్వైజర్ పాపారావు రీచా ఆర్గనైజేషన్ చేపడుతున్న స్మార్ట్‌పూర్ కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో రీచా సిబ్బంది ప్రేమలత, షాన్, జి. శీనయ్య, మణి ఈశ్వర్, జెడ్ బి ఎన్ ఎఫ్ సిబ్బంది యామిని మరియు 41 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# మార్గదర్శిలను వెంటనే రిజిస్టర్ చేయాలి

**:జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి.**

**స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర లో భాగంగా ప్రతి గ్రామం లో( ఈనెల 19వ తేదీన) 3 వ శనివారం కార్యక్రమాలు జరగాలి.**

**చిత్తూరు,స్వర్ణ సాగరం, జూలై 17**



పి 4 క్రింద పేదలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శి లను గుర్తించి వెంటనే రిజిస్టర్ చేయించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో, ఎంపీడీఓ లతో, మున్సిపల్ కమిషనర్లతో పీ-4 , స్వర్ణాంధ్ర %-%స్వచ్చాంధ్ర , సీజనల్ వ్యాధులు తదితర అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి పలు సూచనలను జారీ చేసారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీనస్వర్ణాంధ్ర %-% స్వచ్చాంధ్ర లో భాగంగా 3 వ శనివారం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందిద్దాం అనే నినాదం తో కార్యక్రమాలు చేయాలనీ ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రతి గ్రామం లో, వార్డు లలో, మండల స్థాయి లో 3 వ శనివారంకార్యక్రమాలునిర్వహించాలని, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని తెలిపారు. మున్సిపల్ కమీషనర్లు అందుకు తగ్గ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ఒక నెలపాటు నిర్వహించాలని డిపిఓను ఆదేశించారు. మండల స్థాయిలో 100 మొక్కలను నాటాలని సూచించారు. ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సమావేశంలో పాల్గొనే మహిళలకు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయం పై అవగాహన పెంచాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ బాటిల్ ల వాడకంను తగ్గించినట్లయితే ప్లాస్టిక్ వినియోగంను అదుపు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా క్లాత్ బ్యాగులను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం పీ 4 విధానం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల అభ్యున్నతికి శ్రీకారం చుట్టిందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పీ 4విధానం పై వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామ సభలు, ఇంటింటికి సర్వే నిర్వహించి అర్హులను గుర్తించే కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. జిల్లాలో 65 వేల కుటుంబాలను పీ -4 కింద గుర్తించడం జరిగిందని, నెల 17, 18 తేదీల్లో సిబ్బందికి శిక్షణఇవ్వనున్నారు. జూలై 21వ తేదీ నుంచి ఆగస్టు వరకు రీ వెరిఫికేషన్ పూర్తి చేయాల్సి ఉంది. ఈ సారి నిజంగా అర్హత కలిగిన పేద కుటుంబాల్నే గుర్తించేలా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.బంగారు కుటుంబాలకు సంబంధించి జూలై 21 నుండి ఆగస్టు 7వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి అసలైన అర్హులను గుర్తించాలని తెలిపారు. ఈ సర్వే ద్వారా అర్హులైన కుటుంబాలను జాబితాలో చేర్చే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. సర్వేలో ఇంటి నిర్మాణం, త్రాగునీటి అవసరం వంటి మౌలిక వసతులు అవసరమైన వారిని గుర్తించాలని తెలిపారు. రీవెరిఫికేషన్ పూర్తయ్యాక, తుది జాబితా ఆధారంగామార్గదర్శుల్ని సంప్ర దించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమవు తోంది. జిల్లాకు చెందిన బడా పారిశ్రామిక వేత్తలు, ఎన్ ఆర్ ఐ లను సంప్రదించి బంగారు కుటుంబాలను ఆదుకోవాలని కోరనున్నారు. గుర్తించిన బంగారు కుటుంబాల్ని దత్తత తీసుకున్న మార్గదర్శులు ఆయా కుటుంబాలకు అవసరమైన విద్య, వైద్యం, మౌలిక వసతుల్ని సమకూర్చనున్నారు.

జెడ్పి సిఈఓ, డ్వామా పీడీ, సిపిఓ, జిఎం డిఐసి, డిఆర్డిఏ పిడి తదితర నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు తమ పరిధిలో మండలాలలోని ఎంపీడీవోలు మరియు సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఖచ్చితమైన ఇంటింటి సర్వే నిర్వహించేందుకు సూచనలు చేయాలని తెలిపారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు అర్హులను గుర్తించడంలో బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ హాబిటేషన్స్ లో మరికొన్ని కుటుంబాలను ఈ కార్యక్రమం కింద నమోదు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి : జిల్లాలో వర్షాలు అధికంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా పైప్ లైన్ లీకేజీ లు లేకుండా చూడాలని, నీటి కాలుష్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చూడాలని, క్లోరిన్ , బ్లీచింగ్ స్ప్రే చేసి పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలని సూచించారు. జిల్లా పంచాయతి అధికారి, డి.ఎం.హెచ్.ఓ, ఆర్.డబ్ల్యు ఎస్.ఈ , జిల్లా పరిషత్ సి.ఈ.ఓ లు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని, ఎటువంటి సంఘటన జరిగినా వీరే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు. మండల స్థాయి అధికారులు, ఈ.ఓ.పి.ఆర్.డి లు, మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొనారు.

# ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలి





**చిత్తూరు, స్వర్ణ సాగరం,జూలై 17**

రాష్ట్రంలో ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం ఎంఎస్ఎస్ఈ పార్కులు, స్వర్ణ ఆంధ్ర, పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా అవగాహన, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

గురువారం మధ్యాహ్నం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరం నందుజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాదరి , అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె. విజయానంద్ మాట్లాడుతూ ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసేందుకు భూములను గుర్తించాలని, రోడ్లు, పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నూరుశాతం అమలు చేసి ప్రజలనుండి సానుకూల అభిప్రాయాలు కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పట్టణాలు, గ్రామాలూ పరిశుభ్రం ఉండేలా చూడాలని, నిత్యా జీవితంలో ప్లాస్టిక్ వినియోగం ముఖ్యంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం కారణంగా ఆరోగ్యంపై కలిగించే దుష్ప్రభాలపై ప్రజలకు అవగాహన కలిగించి, ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదించాలన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన కార్యక్రమం కింద గుర్తించబడిన గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సీఎస్ విజయానంద్ కు తెలియజేస్తూ జిల్లాలోని ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగిరి, కుప్పం, జీడీ నెల్లూరు, నియోజకవర్గాలలో ఎం ఎస్ ఎం ఈ ప్రత్యేక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకంలో జిల్లాలోని కొన్ని గ్రామాల పనులలో స్థానిక అవసరాల ననుసరించి కొన్ని పనులు మార్పులుచేసిప్రతి పాదనలురూపొందించామని,వాటినిత్వ రితగతినపూర్తిచేస్తామన్నారు. జిల్లాలో మొత్తం 65,451 బంగారు కుటుంబాలు గుర్తించినట్లు వెల్లడించారు. వీటిలో కుటుంబాలను దత్తత తీసుకున్నారని, ఇంకా కుటుంబాలు దత్తత కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. ఆగస్టు నెల మొదటి వారం లోపు 1,93,424 కుటుంబాల దత్తత లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు ముమ్మరం చేసామని అన్నారు.నియోజకవర్గాల వారీగా వివరాలను వెల్లడిస్తూ చిత్తూరు - 7,953, గంగాధర నెల్లూరు (ఎస్ సి)-11,573, కుప్పం -10,407, నగరి- 5135, పలమనేరు -10,106, పుంగనూరు -9,541, పూతలపట్టు -10,736 మొత్తం : 65,451 కుటుంబాలు ఉన్నట్లు వివరించారు. పీ4 కేవలం దాతృత్వ కార్యక్రమం కాదని, గ్రామాలు స్వయం సమృద్ధిని సాధించి, స్వయంగా ఇతర గ్రామాలకు సహాయపడే శాశ్వత సామాజిక ఉద్యమంగా భావించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేనకూరు తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ కి ఘనమైన స్వాగతం

**నాయుడుపేట స్వర్ణ సాగరం జూలై 17**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం నాయుడుపేట మండలం లోని మేనకూరు వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లకు టీడీపీ నాయకులు కట్టా వెంకట రమణారెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లకు టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి,నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ నల్లు కస్తూరయ్య లు శాలువాలు కప్పి,పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేనకూరులోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం శ్రీ రామ మందిరంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఆకస్మిక తనిఖీ

## కోదాడ దవాఖానాలో గైనకాలజిస్ట్ డాక్టర్ లేకపోవడంతో ఆగ్రహం

## భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని ఇంజినీర్లకు ఆదేశం

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 17



కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు కోదాడలోని ప్రభుత్వ 30 పడకల దవాఖానాలను పరిశీలించారు. ఓపి రిజిస్టర్ ను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు, గైనకాలజిస్ట్ పద్మావతి లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆసుపత్రిని పరిశీలనకు వచ్చిన ప్రతిసారి గైనకాలజిస్ట్ విధులలో కనిపించడం లేదని ఆసుపత్రి సూపర్డెంట్ డా.దశరథ ను నివేదిక సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.ఔషధాల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు,అన్ని రకాల పేషెంట్లకు మందులు అందుతున్నాయా అడిగి తెలుసుకున్నారు .అనంతరం ప్రసూతి గదిలో సాధారణ ప్రసవాలు ఎన్ని జరిగాయి డ్యూటీ డాక్టర్ వైష్ణవిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ సాధారణ ప్రసవం అయిన రెడ్ల కుంట గ్రామానికి చెందిన ముత్యాల శిరీష తో కలెక్టర్ మాట్లాడారు.డాక్టర్లు వైద్యం సరిగా నిర్వహిస్తున్నారా సకాలంలో మందులు అందజేశారా పుట్టిన బాబుకు వ్యాక్సినేషన్ చేశారా లేదా అని శిరీషను కలెక్టర్ అడిగారు. అక్కడనుండి కొత్తగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ రూమును పరిశీలించారు.కొత్త బ్లాక్ కొరకు జరుగుతున్న భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.లేఅవుట్ ను పరిశీలించి వారానికి ఒకసారి జరుగుతున్న పనుల యొక్క నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ,తహసిల్దార్ వాజిద్ ఆలి, డిసిహెచ్ఎస్ యస్.వెంకటేశ్వర్లు డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.



# దళితులపై అధికారులు చిన్న చూపు చూస్తే ఊరుకోం



## తిరుపతి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ అరవ పార్వతయ్య

స్వర్ణసాగరం ప్రతినిధి దక్కిలి

తిరుపతి జిల్లా దక్కిలి మండలం పలుగోడు గ్రామంలో 154 ఎకరాల అటవీ మేత పోరంబోకు భూమిలో గ్రామానికి చెందిన రైతులు ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారని,అందులో కేవలం ఆరు ఎకరాలు పలుగోడు మాలపల్లికి చెందిన నలుగురు 1.5 ఒకటిన్నర ఎకరా భూమిని సాగు చేసుకుని పంటలు పండించుకుంటున్నారు,ఈ పరిస్థితిలో వివాదం నెలకొన్నందు వలన,గత నెల జిల్లా ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు అరవ పార్వతయ్య,మరికొందరు దక్కిలి తాసిల్దార్ శ్రీనివాసులకు సమస్యను వివరించి,దళితులకు న్యాయం చేయాలని కోరారు,ఈ క్రమంలో సమస్యను జిల్లా కలెక్టర్ కి వివరించగా ఆయన ఆదేశాల మేరకు గురువారం గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా పర్యవేక్షణలో పలుగోడు గ్రామంలో వివాదాస్పద భూములను పరిశీలించడం జరిగింది,ఈ క్రమంలో దళితులు కావాలనే కొందరు దళితులు సాగు చేసుకుంటున్నా ఆరు ఎకరాల భూమి తమదంటూ,గొడవ చేయడంతో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఆరు ఎకరాల భూమిలో సాగు చేయడానికి హెచ్చరిక బోర్డు పెట్టమని తాసిల్దార్ శ్రీనివాసులకు ఆదేశించడంతో,విషయం పై స్పందించిన తిరుపతి జిల్లా ఎస్సీ ఎస్టీ కమిటీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు అరవ పర్వతయ్య మాట్లాడుతూ దళితుల అయినందువలన వారు సాగు చేసుకుంటున్న భూమిలో హెచ్చరిక బోర్డు బోర్డు పెట్టడం జరిగిందని,ఒకే సర్వే నంబర్ భూమిలో కేవలం 6 ఎకరాలను పెట్టడం దళితులంటే అధికారులకు చిన్న చూపు అని అర్థమవుతుందన్నారు.సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ను ఈ పంట కాలం వరకు ఆరు ఎకరాల్లో వ్యవసాయం చేసుకుంటాం మని దళితులు, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటింగ్ కమిటీ సభ్యులు ప్రాధేయపడ్డ అధికారులు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్



## వార్డు ఇంచార్జ్ అనీఫ్

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 17

హుజూర్ నగర్ పట్టణంలోని దద్దనాల చెరువు ప్రాంతంలో నివాసం ఉంటూ ఆర్థికంగా మధ్య తరగతికి చెందిన వారు అత్యవసర సమయంలో ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులను పడుతుండడంతో వారికి భరోసాగా సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సహాయ సహకారాలతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ చేతుల మీదుగా వార్డు ఇంచార్జ్ అనీఫ్ సమక్షంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.

# నగెల్లి కృపమ్మ మరణం బాధాకరం





స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 17

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో నివాసం ఉంటున్న నగెల్లి కృపమ్మ సుమారు 100 సంవత్సరాలు జీవనం కొనసాగించి ముగ్గురు కుమారులు ఐదుగురు కూతుర్లు కు జన్మనిచ్చి వారి కుమారులు ముదిమవాళ్ళు కొడుకుళ్ళు పెండ్లిల్లు చూసి మరణించారు.విషయం తెలుసుకొని మాస్తిని కుల రాష్ట్ర అధ్యక్షులు నాగెల్లి నర్సయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కుటుంబానికి 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగెల్లి క్రిస్తయ్ రాష్ట్ర కన్వీనర్ బుద్దుల రమేష్ రాష్ట్ర ఉపద్యక్షులు పొన్నల అంజి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మరియూ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు డి రాములు కోదాడ మండల అద్యకుడు నగెళ్ళి వెంకటేష్ మరియు నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నగెల్లి నాగయ్య మునగాల మండల అధ్యకషుడు దర్శనం వెంకన్న మండల ప్రధాన కార్యదర్శి నాగెళ్ళి వెంకన్న పాల్గొనడం జరిగింది.

# చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ శ్రీకాళహస్తిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

స్వర్ణ సాగరం- తొట్టంబేడు,



శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని టీడీపీ అధినేత చంద్రబాబు మేనిఫెస్టోలో చేసిన హామీలను ప్రజలకు గుర్తు చేసే క్రమంలో, జూలై 18వ తేదీన (శుక్రవారం) మధ్యాహ్నం 3 గంటలకు శ్రీకాళహస్తి పట్టణంలోని సరస్వతి ఆడిటోరియంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు.ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అధ్యక్షత వహించనుండగా, ముఖ్య అతిథులుగావైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి,తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి,ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యంహాజరుకానున్నారు.ఈ సమావేశానికి శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి, ఏర్పేడు, తొట్టంబేడు, రేణిగుంట మండలాల నుండివైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం, యువజన, విద్యార్థి, కార్మిక, రైతు సంఘాల అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు తప్పకుండా హాజరుకావాలని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# కోడూరులో నారాయణ హాస్పిటల్ ఉచిత వైద్య సలహా శిబిరం



## శిబిరానికి విశేష స్పందన

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం జూలై 17

మండలంలోని కోడూరు గ్రామ సచివాలయంలో గురువారం నెల్లూరు నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సలహా శిబిరం నిర్వహించారు. వివిధ వ్యాధులకు సంబంధిత వైద్యులు చికిత్సలు నిర్వహించి అవసరమైన వారికి నెల్లూరు వైద్యశాలకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ప్రియాంక డాక్టర్ గుడి ఝాన్సీ ప్రవళిక డాక్టర్ జెఎస్ఆర్ ప్రభాత్ పిఆర్ఓ నందకిషోర్ స్థానికులు పాల్గొన్నారు తమ వైద్యశాల ద్వారాఅత్యవసరమైన ఆధునిక చికిత్సలు అందిస్తున్నట్లు వైద్యశాల వీఆర్ ఓ నందకిషోర్ తెలిపారు ఈ శిబిరానికి మంచి స్పందన లభించింది

# మా బడి మాక్కావాలి..వేడాం ప్రజల నిరసన

స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి



మా బడి మాకు కావాలంటూ శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని వేడాం గ్రామస్తులు విద్యాశాఖాధికారులకు వ్యతిరేకంగా గురువారం జిల్లా కలెక్టరెట్ వద్ద నిరసన తెలిపారు. వేడాం ప్రాథమిక పాఠశాలలో సుమారు 40 మంది విద్యార్థులు చదువుకుంటున్నారనీ, మోడల్ స్కూల్స్-విలీన ప్రక్రియలో భాగంగా 3, 4, 5 తరగతులను సుమారు 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న బీసీ కాలనీలో కలిపారని వాపోయారు. బీసీ కాలనీకి వెళ్లే మార్గంలో వర్షా కాలం వాగులు, చెరువులు ఉప్పొంగుతాయని అన్నారు. ఈ నేపథ్యంలో అక్కడికి మా పిల్లలను ఎలా పంపాలని ప్రశ్నించారు. అధికారులు తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని సూచించారు.

# వర్షపు నీటితో ఐరాల పశువైద్యశాల






ఐరాల, జులై17 స్వర్ణ సాగరం :

వర్షపు నీటితో ఐరాల పశు వైద్యశాల. ఐరాల ప్రధాన వైద్యశాల లో బుధవారం కురిసిన వర్షానికి పశు వైద్యశాల వర్షపు నీరు నిలిచిపోవడంతో వైద్యశాల సిబ్బంది, వైద్యశాలకు పశువులతో వచ్చిన రైతులు ఇబ్బంది పడ్డారు, మండల అభివృద్ధి అధికారి ధనలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సంబంధిత పంచాయతీ కార్యదర్శికి తెలియపరచగా పశు వైద్యశాలలో ఉన్నటువంటి నీటిని దగ్గరుండి కార్యదర్శి మాధవి సమస్యను పరిష్కరించారు, పలువురు రైతులు మండల అభివృద్ధి అధికారి కి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎన్టీఆర్ స్టేడియం పనులు పున. ప్రారంభం



## 22 కోట్లు అభివృద్ధి పనులకు భూమి పూజ

కుప్పం స్వర్ణ సాగరం న్యూస్

మన ప్రియతమ నాయకుడు కుప్పం ముద్దుబిడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం ఈరోజు కుప్పం మున్సిపల్ లో ఎన్టీఆర్ స్టేడియం 22 కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గారు APSRTC ఉపఅధ్యక్షులు కుప్పం నియోజకవర్గ ఇంచార్జి పిఎస్ మునిరత్నం గారు డాక్టర్ సురేష్ బాబు గారు మరియు బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

# ఆడికీర్తిక ప్రారంభం

## కెనమాకునపల్లి గ్రామంలో పల్లకిపై సుబ్రహ్మణ్యస్వామినీ ఊరేగింపు





శాంతిపురం స్వర్ణసాపురం న్యూస్

శాంతిపురం మండలంలోని కెనమాకులపల్లి పంచాయతీ కెనమాకులపల్లి గ్రామంలో ఆడి కీర్తిక సందర్భంగా కెనమాకులపల్లి గ్రామస్తులు సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకం చేసి స్వామివారిని పల్లకిలో అలంకరించి డప్పు నిత్యాలతో బాణాసంచాల మధ్య పల్లకిలో కెనమాకులపల్లిలో ఊరేగింపు చేశారు ఆ గ్రామంలో ఆడవాళ్ల సుబ్రహ్మణ్య స్వామికి పూజలు చేసి హారతులు తో స్వాగతం



# రాగిమానుపెంట తారు రోడ్డుకు మొక్షం లేదా



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 17

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రం నుండి రాగిమానుపెంట కు పోవు తారురోడ్డుకు మొక్షం లేదా అని మండల ప్రజలు అనుకుంటున్నారు గత 5 సంవత్సరాలుగా రాగి మానుపెంట తారు రోడ్డు గుంతల మై మై పలు ప్రమాదాలు జరుగుతున్న రాగమనుపెంట తారు రోడ్డు విషయం రాగిమానుపెంట సర్పంచ్ తోట శ్రీహరి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు వివరించిన ఇంతవరకు కనీసం గుంతలను పూడ్చలేదని తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేదని పలువురు విమర్శిస్తున్నారు నిత్యం రద్దీతో ఉండే రాగి మానుపెంట తారు రోడ్డు చుట్టుపక్కల గ్రామాలకు పోవాలన్న చినుకు పడితే తారు రోడ్డు వంక లాగా ఉంటుందని ఈ వంక తారు రోడ్లో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని కనీసం తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోయినా గుంతలను సక్రమంగా పూట్చాలని మండల ప్రజలు కోరుతున్నారు ఇకనైనా ప్రభుత్వ స్పందించి రాగిమోను పెంట తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు

# వేడాం గ్రామ పాఠశాల విలీనంపై గ్రామస్తుల ఆందోళన





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి మండలం, వేడాం గ్రామ పంచాయతీలో జూలై 17 తర్వాత వందేళ్ల చరిత్ర గల ప్రాథమిక పాఠశాల విలీనం3వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులను 3.5 కిలోమీటర్ల దూరంలోని బిసి కాలనీ పాఠశాలకు బదిలీ చేయడం.గ్రామస్తుల ఆందోళనలు భావోద్వేగ అనుబంధం: పాఠశాల కేవలం భవనం కాదు, వారి భావోద్వేగాలకు, చిన్నారుల ఆశయాలకు ఆదారం. చిన్నారుల భద్రత: చిన్న పిల్లలు చాలా దూరం ప్రయాణించాల్సి రావడం, భద్రతా సమస్యలు, వర్షాకాల ఇబ్బందులు. రవాణా లోపం: రవాణా సౌకర్యం లేకపోవడం.

అనుమతి లేకపోవడం: గ్రామస్తుల అనుమతి లేకుండానే నిర్ణయం తీసుకోవడం.అధికారుల స్పందన: “ఏమీ చేయలేము” అంటూ చేతులు ఎత్తేయడం. పాఠశాల టీచర్‌ను అడ్డుకున్న గ్రామస్తులపై కేసులు పెట్టాలని కలెక్టర్ సూచన. జూలై 17న కలెక్టర్‌ను కలిసినా, “మీ మంచి కోసమే చేశాం” అన్న సమాధానంతో సమస్య పరిష్కారం కాలేదు.గ్రామస్తుల డిమాండ్:ప్రభుత్వం వెంటనే స్పందించి,



స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, పిల్లల విద్యకు ముప్పు లేకుండా, వేడాం పాఠశాలను అదే గ్రామంలో కొనసాగించాలి. “విద్యార్థుల హక్కు కోసం ఎన్ని కేసులైనా ఎదుర్కొంటాం” అని గ్రామస్తులు ధీమాగా ప్రకటిస్తున్నారు

# తొట్టంబేడు ఎస్సై రామాంజనేయును మర్యాదపూర్వకంగా కలిసిన వైయస్సార్సీపీ మండల అధ్యక్షుడు డా. కోగిల సుబ్రహ్మణ్యం

స్వర్ణ సాగరం– తొట్టంబేడు,



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండల ఎస్సై రామాంజనేయులును గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డా. కోగిల సుబ్రహ్మణ్యం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ సుబ్రహ్మణ్యం ఎస్సై రామాం జనేయులుకు శాలువా కప్పి సత్కరించారు. పోలీస్ విభాగం ప్రజలకు సేవలం దించడంలో కీలక పాత్ర పోషిస్తోందని, శాంతి భద్ర తలు, చట్టపరిరక్షణ విషయంలో ఎస్సై సేవలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు .సామాజిక సమరసతతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# విద్యుత్ షాక్ తో గిరిజన మహిళకు తీవ్ర గాయాలు

తోటపల్లి గూడూరుస్వర్ణ సాగరం జూలై 17

మండలం లోనికోడూరు పంచాయతీ ముకంటమ్మ గిరిజన కాలనీకి చెందిన తుపాకుల కృష్ణయ్య భార్య శాంతి గురువారం ఉదయం హీటర్ తో నీళ్లను వేడి చేసుకునే క్రమంలోప్లగ్ పట్టుకోవడంతో విద్యుత్ షాకుకు గురై తీవ్ర గాయాలైనాయి.స్థానికులు కుటుంబీకులు వెంటనే మెరుగైన చికిత్స కోసం వైద్యశాలకు తరలించారు

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి తెలిపిన కోలా ఆనంద్



స్వర్ణ సాగరం– శ్రీకాళహస్తి,

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన పి.వి.ఎన్. మాధవ్ ని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో స్వాగతించిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్, శ్రీకాళహస్తి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ:∩ “మాధవ్ ఎన్ డి ఏ కూటమిలో సమన్వయంతో ముందుకు సాగి పార్టీని రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించేలా చేస్తారని విశ్వసిస్తున్నాం. అలాగే పార్టీని బూత్ స్థాయిలో పటిష్టం చేసి, కార్యకర్తల అభ్యున్నతికి న్యాయం చేస్తారని ఆశిస్తున్నాం.”ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు కూడా పాల్గొన్నారు.

# పుష్ప పల్లకి పై ఊరేగిన శ్రీ సీతా సమేత కోదండ రాములు

స్వర్ణసాగరం తవణంపల్లి జూలై-17



తవణంపల్లి మండల పరిధిలోని టీ పుత్తూరు గ్రామం లో వెలసిన శ్రీ కోదండ రాముల వారి ఆలయంలో పుష్ప పల్లకి సేవ ఘనంగా జరిగింది. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ సీతా సమేత కోదండ రామస్వామిని ఈ రోజు పూజలు నిర్వహించి తరువాత వాహన సేవ అయిన పుష్పపల్లకి పై ఉంచి గ్రామ పురవీదులలో ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు ఉదయం తిరుమంజన సేవ, పాలాభిషేకం, సాయంత్రం ఊంజల సేవ, రాత్రి పుష్ప పల్లకిపై ఊరేగిన శ్రీ కోదండ రాములవారు. ఈ సందర్భంగా పాట కచ్చేరి బాణా సంచా పేలుళ్ల నడుమ సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త సిద్దారెడ్డి మరియు గ్రామస్తులు, ఉభయ దారులు బి మోహన్ రెడ్డి బ్రదర్స్ టీ పుత్తూరు, వి విజయరామరెడ్డి టి పుత్తూరు, గళ్ళ వెంకటపతి నాయుడు గళ్ళవాళ్ల ఊరు, పుష్ప పల్లకి సేవ ఉభయ దారులు గా వ్యవహరించి విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం తిలకించడానికి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, శ్రీరామ భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# కింగ్‌డమ్ హీరోకు డెంగ్యూ.. ఆస్పత్రిలో విజయ్ దేవరకొండ !

ఫిల్మ్ స్టార్ విజయ్ దేవరకొండ ఆస్పత్రిలో చేరాడు. అతను డెంగ్యూతో బాధపడుతున్నట్లు తెలిసింది. ఈనెల 20వ తేదీన అతను ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. విజయ్ దేవరకొండ కానీ ఇతర సభ్యులు ఎవరూ ఈ విషయాన్ని ధ్రువీకరించలేదు. దేవరకొండ నటించిన కొత్త చిత్రం కింగ్‌డమ్ ఈనెల 31వ తేదీన రిలీజ్ కానున్నది. కింగ్‌డమ్ చిత్రాన్ని గౌతం తిన్ననూరి డైరెక్ట్ చేశాడు. ఆ ఫిల్మ్‌లో భాగ్యశ్రీ బోర్సే, సత్యదేవ్ నటిస్తున్నారు. సీతార ఎంటర్‌టైన్మెంట్స్, ఫార్చ్యూనర్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌పై ఆ మూవీని రిలీజ్ చేస్తున్నారు. పూర్తి స్థాయి కమర్షియల్ ఫిల్మ్‌గా కింగ్‌డమ్‌ను రూపొందించారు. వాస్తవానికి మార్చి 30న రిలీజ్ కావాల్సిన ఆ సినిమాను పోస్టు ప్రొడక్షన్ సమస్య వల్ల వాయిదా వేశారు. కింగ్‌డమ్ ఫిల్మ్‌కు చెందిన హిందీ వర్షన్‌ను థియేటర్లలో కాకుండా నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న డాన్ 3 చిత్రంలో విలన్ పాత్రలో విజయ్ దేవరకొండ పోషించనున్నట్లు తెలుస్తోంది. ఫర్హన్ అక్తర్‌కు సంబంధించిన ఆ ఫిల్మ్‌లో విక్రాంత్ మాసే స్థానంలో దేవరకొండకు ఛాన్స్ దక్కినట్లు కొన్ని రూమర్స్ వినిపిస్తున్నాయి.

# అమ్మాయి పోస్టర్ చూడగానే అందరూ పారిపోతారు

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో వస్తోన్న చిత్రం పరదా. లేడీ ఓరియంటెడ్ మూవీగా వస్తోన్న ఈ సినిమాకు ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సంగీత, దర్శనా రాజేంద్రన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చే నెల ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్‌కు ఇంకా నెల రోజుల సమయం ఉండగానే మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే ఈ సినిమా నుంచి ఓ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు హాజరైన అనుపమ పరమేశ్వరన్ తన సినిమా గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఒక అమ్మాయి లీడ్ రోల్‌గా సినిమా పోస్టర్ చూస్తే అందరూ కూడా వెనక్కి వెళ్లిపోతారని అనుపమ తెలిపింది. అది ప్రొడ్యూసర్స్, డిస్ట్రిబ్యూటర్స్, ఓటీటీతో పాటు ఆడియన్స్ కూడా కావొచ్చని పేర్కొంది. అయితే అది తప్పని నేను చెప్పట్లేదు..అదే రియాలిటీ అని అనుపమ వెల్లడించింది. ఆ రియాలిటీ నుంచే వచ్చిన సినిమా పరదా అని.. మా సినిమా దాదాపు ఏడాది క్రితమే పూర్తయిందని అనుపమ పరమేశ్వరన్ చెప్పుకొచ్చింది. మా సినిమా రిలీజ్ డేట్ కోసం చాలా కష్టపడ్డామని.. చివరికీ ఆగస్టు 22న మీ ముందుకు వస్తున్నామని తెలిపింది.






## తెలుగులోకి రాబోతున్న తమిళ సూపర్‌హిట్ 'మై బేబీ'.. ఆసక్తికరంగా ట్రైలర్

ఇటీవల తమిళంలో విడుదలై భారీ విజయం సాధించిన '%ణచీూ%' చిత్రం ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. ఎస్.కె. పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాత సురేష్ కొండేటి ఈ చిత్రాన్ని 'మై బేబి' పేరుతో ఈనెల జూలై 18న థియేటర్లలో విడుదల చేయబోతున్నారు. నెల్సన్ వెంకట్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నిమిషా సజయన్, అథర్వ మురళి కీలక పాత్రల్లో నటించారు. గతంలో 'ప్రేమిస్తే', 'జర్నీ', 'షాపింగ్ మాల్', 'పిజ్జా' వంటి విజయవంతమైన అనువాద చిత్రాలను అందించిన సురేష్ కొండేటి, 'మై బేబి'తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ సినిమా విడుదలకు ఒక్కరోజే ఉండడంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. హాస్పిటల్ మాఫియా ఆధారంగా తెరకెక్కినట్లు తెలుస్తుంది. ఈ చిత్రం ఆనంద్ (అథర్వ), దివ్య (నిమిషా సజయన్) అనే జంట చుట్టూ తిరుగుతుంది. ఆనంద్ తన లవ్ ఫెయిల్ అవ్వడం వలన మందుకి బానిసగా మారతాడు. దివ్య బోర్డర్‌లైన్ పర్సనాలిటీ డిజార్డర్ అనే మానసిక సమస్యతో బాధపడుతూ ఉంటుంది. వీరిద్దరికి అనుకోకుండా పెళ్లి జరుగుతుంది. అయితే ఆనంద్ దివ్య మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని, ఆమెను ప్రేమిస్తాడు. వారిద్దరూ సంతోషంగా జీవిస్తారు. ఈ క్రమంలోనే దివ్య గర్భవతి అవుతుంది, వారికి ఒక బాబు పుడతాడు. అయితే, బిడ్డ పుట్టిన కొన్ని నిమిషాలకే, ఆ బిడ్డ తమది కాదని, ఎవరో ఆసుపత్రిలో మార్చేశారని దివ్య పదేపదే చెబుతుంది. ఆమె మానసిక స్థితి కారణంగా మొదట ఎవరూ ఆమె మాటలు నమ్మరు. కానీ ఆనంద్ తన భార్య మాటలను నమ్మి, నిజం తెలుసుకోవడానికి బయలుదేరతాడు. ఆనంద్ తన బిడ్డను కనుగొనడానికి వెళ్లిన క్రమంలో పిల్లలను కిడ్నాప్ చేసి అమ్ముకునే ఒక పెద్ద నెట్‌వర్క్‌ను కనుగొంటాడు. అయితే ఈ నెట్‌వర్క్‌ని నడిపిస్తుంది ఎవరు. ఆనంద్ ఈ నెట్‌వర్క్‌ని ఎలా కనిపెట్టాడు. దివ్య తనకి పుట్టిన బిడ్డని మార్చేశారు అని ఎలా తెలుసుకుంటుంది అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.



## సత్యదేవ్ కోటి రూపాయల ఆర్టిస్ట్.. ఆ మార్క్ ఎప్పుడో దాటేశాడు!

టాలెంట్ ఆర్టిస్ట్ సత్యదేవ్ మొదట్లో హీరో స్నేహితుడి పాత్రలు చేసేవాడు. తర్వాత విలనిజం చేశాడు. అలాగే హీరోగానూ సినిమాలు చేస్తున్నాడు. ఆ మధ్య ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోనూ యాక్ట్ చేశాడు. కానీ ఎడిటింగ్‌లో తను కనిపించే దాదాపు 16 నిమిషాల సీన్లను లేపేశారు. కావాల్సినంత ప్రతిభ ఉన్నా.. ఎందుకో కాస్త వెనకబడుతున్నాడు. ఇతడు చివరగా నటించిన జీబ్రా కూడా బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాన్ని అందుకోలేకపోయింది.

**నేనప్పుడే చెప్పా..**

కానీ సత్యదేవ్ దమ్మున్న నటుడని మాత్రం పేరు సంపాదించుకున్నాడు. ప్రస్తుతం ఇతడు కింగ్‌డమ్ మూవీలో విజయ్ దేవరకొండ సోదరుడిగా నటిస్తున్నాడు. అలాగే సత్యదేవ్ చేతిలో ఫుల్ బాటిల్, గరుడ: చాప్టర్ 1 చిత్రాలున్నాయి. తాజాగా ఇతడు పరదా సినిమా సాంగ్ లాంచ్ ఈవెంట్‌కు హాజరయ్యాడు. ఈ క్రమంలో నిర్మాత విజయ్ డొంకాడ.. సత్యదేవ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశాడు. సత్యతో 47 డేస్ సినిమా చేశాను. భయ్యా.. నువ్వు త్వరలోనే కోటి రూపాయల ఆర్టిస్టువి అవుతావు అని ఆ సినిమా షూటింగ్‌లోనే అన్నాను.

**చాలా టాలెంట్**

ఆ రూ.1 కోటి మార్కు ఆయన ఎప్పుడో దాటేశారు. సత్య చాలా టాలెంటెడ్ ఆర్టిస్ట్. ఆయన నాకు ఫ్యామిలీ మెంబర్‌లానే అనిపిస్తాడు అని చెప్పుకొచ్చాడు. పరదా సినిమా విషయానికి వస్తే.. ఇందులో అనుపమ ప్రధాన పాత్రలో నటించింది. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కాంద్రేగుల దర్శకత్వం వహించగా విజయ్ డొంకాడ, శ్రీనివాసులు పీవీ, శ్రీధర్ మక్కువ నిర్మిస్తున్నారు. ఆగస్టు 22న పరదా విడుదల కానుంది.